www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 26 ఏప్రిల్ 2024










# సినిమాకు సవతి పోరు
# ఐపిఎల్‌లో మూవీస్ డీలా






# సినిమాకు సవతి పోరు.. ఐపిఎల్‌లో మూవీస్ డీలా



స్పోర్ట్స్.. సినిమా.. దేశంలో ఈ రెండింటికే ఎక్కువ ప్రాధాన్యత. అయితే, స్పోర్ట్స్‌లో క్రికెట్ అంటే మరీ చెప్పనక్కర్లేదు. క్రికెట్ సమరం మొదలైతే చాలు.. సిని ప్రేక్షకులు కూడా థియేటర్ల వైపు కన్నెత్తి చూడరు. మరీ.. ఈవినింగ్‌షోలకు ఈ ప్రభావం ఎక్కువే ఉంటుంది. ఇలాంటి సమయంలోనే సినిమాకు సవతి పోరు కంటిన్యూ అవుతుంది. అదే ఐపీఎల్.. ఇప్పుడు సమ్మర్ సీజన్లో ఐపీఎల్.. సినిమాకు ప్రేక్షకులను దూరం చేయగా.. ఇది మరికొద్ది రోజులు కొనసాగుతుంది. ఎందుకంటే ఐపీఎల్ తర్వాత టీ20 వరల్డ్‌కప్ కూడా ప్రారంభమవుతుంది. నిజానికి, ఎప్పుడూ రెండే రెండు విభాగాలు ఊరిస్తూ ఉంటాయి. ఒకటి క్రికెట్.. రెండు సినిమా. ఈ రెండూ కలిస్తే కాంబినేషన్ సూపర్ హిట్. కానీ ఈ రెండు పోటీ పడితే దర్శక నిర్మాతలకు చుక్కలే. ఇప్పుడు ఇదే జరుగుతుంది. ఇప్పటికే పలు కారణాలతో చాలామంది సినిమాలు విడుదల చేయలేక అలాగే బాక్సుల్లో ఉంచుకున్నారు. ఏదో సమయం కలిసి వస్తుంది కాబట్టి సినిమాలు విడుదల చేస్తున్నారు తెలుగు నిర్మాతలు. కానీ దానికి ఐపీఎల్ రూపంలో గట్టి పోటీ ఎదురు కానుంది.

నిజానికి, ప్రతిసారి ఐపీఎల్ సినిమాలపై దారుణమైన ప్రభావం చూపిస్తుంది. ఈ సారి కూడా అదే జరగుతుంది. దీంతో విడుదల కావాల్సిన సినిమాలకు బ్రేక్ పడింది. ఐపీఎల్ సీజన్ అంటే మార్నింగ్, మ్యాట్నీ ఎలా ఉన్నా సాయంత్రం మాత్రం టీవీల ముందు అతుక్కుపోతారు యూత్. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఇది కలెక్షన్స్పై భారీ ప్రభావం చూపించడం ఖాయం. మే చివరి వరకు ఐపీఎల్ జరగనుంది. కచ్చితంగా ప్రతీ మ్యాచ్ రసవత్తరంగా సాగుతుందనడంలో ఆశ్చర్యం లేదు. దాంతో ఇప్పుడు నిర్మాతలకు గుబులు మొదలైంది.

## తెలిపోయింది

ఐపీఎల్ తమ సినిమా వసూళ్లపై ఎక్కడ ప్రభావం చూపిస్తుందో అని పడిన టెన్షన్ నిజమే అయింది. ఏకంగా నెల పాటు సాగనున్న ఐపీఎల్ సమరం .. సినిమా థియోటర్లకు ప్రేక్షకులను దూరం చేసింది. ఇలాంటి టైమ్ లో ముఖ్యంగా ఫస్ట్ అండ్ సెకండ్ షోలకు కలెక్షన్లు తగ్గిపోయాయి. గతంలోనూ ఐపీఎల్ పుణ్యమా అని కొన్ని సినిమాలకు వసూళ్లు రాలేదు. ఇప్పుడు కూడా మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఐపీఎల్ సీజన్ అందర్నీ భయపెడుతుంది.






రిలీజ్కు సిద్ధంగా ఉన్న సినిమాలపై క్రికెట్ ప్రభావం పడింది. సినీ ఇండస్ట్రీలో ఫిబ్రవరి నుంచి మార్చి వరకు ఈ నెలలను డ్రై సీజన్ గా భావిస్తుంటారు. తెలుగు స్టేట్స్ లో అన్ని తరగతుల స్టూడెంట్స్ కు ఆ టైంలోనే ఎగ్జామ్స్ ఉంటాయి కాబట్టి.. ఆ రెండు నెలల్లో పెద్ద హీరోల సినిమాలు, భారీ బడ్జెట్ చిత్రాల రిలీజులు పెట్టుకోరు. సంక్రాంతి తర్వాత సినిమాలకు అతి పెద్ద సీజన్ గా భావించే సమ్మర్ లోనే రావాలని అందరూ ప్లాన్ చేసుకుంటారు. అందరికీ వేసవి సెలవులు ఉంటాయి.. వాటిని క్యాష్ చేసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తారు.

## ఆ (్రలో డీ బోసిపోయాయి

కానీ, ఈ ఏడాది మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. 2024 సమ్మర్ సీజన్లో పెద్ద సినిమాల విడుదలలు లేకపోవడం సినీ ప్రియులను నిరాశ పరుస్తుంది. అయితే దీనికి ప్రధాన కారణం ఐపీఎల్ క్రికెట్ టోర్నీ, ఎలక్షన్స్ అని అర్థమవుతోంది. సమ్మర్ బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల సందడి ఉంటుందనే ఆలోచనతో, క్లియరెన్స్ సేల్ అన్నట్లుగా చిన్నా చితకా చిత్రాలన్నిటినీ ఈ గ్యాప్ లోనే థియేటర్లలోకి వచ్చేస్తున్నాయి. మార్చిలో 'ఆపరేషన్ వాలెంటైన్', 'భీమా', 'గామి', 'టిల్లు స్క్వేర్' లాంటి కొన్ని క్రేజీ సినిమాలు వచ్చినా.. అవి బోసిపోయాయి. వరుణ్ తేజ్ మూవీ రిలీజ్ అయినా.. అటువైపు ఎవరూ వెళ్లలేదు. కొంతమేరకు సిద్ధు జొన్నలగడ్డ చిత్రం డీజే టిల్లు స్క్వేర్ వచ్చినా.. దానికి కూడా కొంత నిరాశే ఎదురైంది. మధ్యలో గోపీచంద్, విశ్వక్ సేన్ సినిమాలు అలా వచ్చి.. ఇలా వెళ్లిపోయాయి. ఏప్రిల్ ఫస్ట్ వీక్ లో విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న 'ఫ్యామిలీ స్టార్' మూవీ రిలీజ్ అయినా.. అదీ అంతే.



## వరుస క్రికెట్.. అందుకే వద్దనుకున్నారు

ప్రస్తుతానికైతే ఈ సీజన్ లో ప్రకటించిన ఆసక్తికరమైన చిత్రాలు ఇవే అయినప్పటికీ.. పెద్ద చిత్రాలను మాత్రం ఇప్పుడు థియోటర్లలో వదలడం లేదు. ఇక ఏప్రిల్ రెండో వారం మొదలుకుని, జూన్ రెండో వారం వరకూ చెప్పుకోదగ్గ చిత్రాలేవీ కనిపించడం లేదు. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని 2024 మే 9న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ఈ సోషియో ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ మూవీ తెరకెక్కుతోంది. అయితే ఈ సినిమా ముందుగా చెప్పిన సమయానికి రాకపోవచ్చనే టాక్ వినిపిస్తోంది. కమల్ హాసన్, శంకర్ కాంబోలో రూపొందుతున్న 'భారతీయుడు 2' సినిమాని మే 24న ప్రేక్షకుల ముందుకు

మిగతా 3వ పేజీలో...

2వ పేజీ తరువాయి...

తీసుకురానున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై టీమ్ నుండి ఇంకా అధికారిక ధృవీకరణ రాలేదు. నిజానికి, ఐపీఎల్ ముగుస్తుందనే సంబురంలో దర్శకులు ఉన్నా.. ఆ తర్వాతే టీ 20 వరల్డ్కప్ ప్రారంభమవుతుంది. దీంతో క్రికెట్ వైపే అంతా ఉంటారు.



## అక్కడ ఎన్నికలు

ఈ సమ్మర్లో సినిమాలు ప్లాన్ చేసుకున్నా.. ఐపీఎల్-2024 సీజన్ ఓ వైపు థియోటర్లకు దూరం చేస్తుంటే.. ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఉండటం వల్లనే పెద్ద సినిమాలు వెనక్కి తగ్గుతున్నాయనేది స్పష్టమవుతున్నది. ఏపీలో ఇప్పటికే ఎన్నికల వాతావరణం హీటెక్కింది. రాజకీయం తుది అంకానికి చేరుతుంది. రాజకీయ విమర్శలు, మేనిఫెస్టోలతో అల్లాడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొందరు ఫిలిం మేకర్స్ సినిమాల విడుదల విషయంలో వెనక్కి తగ్గుతున్నారు. దీనికి తోడు ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఐపీఎల్ గండం ఉండనే వుంది. ఈసారి మేజర్ క్రికెట్ టోర్నీ మార్చి చివర్లో ప్రారంభమై, మే 26 వరకూ జరగనుంది. ఈ మ్యాచులకు ఇండియాలో ఎలాంటి ఆదరణ ఉంటుందనే సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇవి గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ కలెక్షన్లపై గట్టిగా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఈవినింగ్, నైట్ షోలు, వీకెండ్ వసూళ్లపై బాగా ఎఫెక్ట్ పడుతోంది. ఇవన్నీ ఆలోచించుకునే భారీ చిత్రాలని ఈ సమ్మర్ లో రిలీజ్ చేయటానికి వెనకడుగు వేస్తున్నారు. దీన్ని క్యాష్ చేసుకోడానికి చిన్న, మీడియం రేంజ్ బడ్జెట్ చిత్రాలు ప్రయత్నించినా.. అవన్నీ బోర్లా పడ్డాయి.

## 73 శాతం క్రికెట్ వైపే

స్పోర్ట్స్ అంటే చాలా మందికి ఇష్టమే. క్రెడిట్ జరుగుతుందంటే ఎంతో మంది టీవీలకే అతుక్కుపోతుంటారు. మరి కొంత మంది టీవీలకు అందుబాటులో లేకుంటే స్మార్ట్ ఫోన్లలో స్కోర్ చేస్తూ ఉంటారు. ఇక జియో సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ టీవీలలో వీక్షకుల సంఖ్య పెరిగిపోతోంది. మొబైల్లు, కనెక్ట్ చేయబడిన టీవీలలో జియో-సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ టీవీలో స్టార్ స్పోర్ట్స్ కంటే మూడు రెట్లు ఎక్కువ ఐపీఎల్ వీక్షకులను చేరుకుంటోందని సోర్స్ నివేదిక వెల్లడించింది. జియో సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ ఐపీఎల్ వీక్షకులలో 73 శాతం మంది ఉండగా, కేబుల్, డీటీహెచ్లో కేవలం 27 శాతం వీక్షకులు ఉన్నారు. ఐపీఎల్లో ప్రకటనల ప్రభావాన్ని నివేదించేందుకు సింక్రోనీ ఇండియా, యునోమర్ చేసిన నివేదిక స్కోర్లో ఈ విషయం వెల్లడైంది. కేబుల్ లేదా డి టి హె చ్లో కంటే స్మార్ట్ టీ వీ ల్లో నే ఎక్కువ మంది ఐ పి ఎ ల్ ని





చూస్తున్నారని స్కోర్ నివేదిక చెబుతోంది. ఐపీఎల్ని కనెక్ట్ చేయబడిన టీవీలో 62% మంది వీక్షకులు, కేబుల్/డీటీహెచ్లో 38% మంది మాత్రమే వీక్షిస్తున్నారు. టీవీలో మొత్తం వీక్షకుల సంఖ్య కూడా నిరంతరం తగ్గుతోందని నివేదిక పేర్కొంది. ఐపీఎల్ వీక్షణ విధానంలో కూడా ఆసక్తికరమైన మార్పులు వచ్చాయి. నివేదిక ప్రకారం.. 52% మంది ప్రజలు టీవీ, మొబైల్ రెండింటిలోనూ ఐపీఎల్ చూడటానికి ఇష్టపడుతున్నారు. ఐపీఎల్ని మొబైల్లో మాత్రమే చూసే వీక్షకులు 30% ఉండగా, ఇప్పటికీ 18% మంది మాత్రమే టీవీకి అతుక్కుపోతున్నారు. లెక్కలు చూస్తే మూడో వంతు మంది వీక్షకులు నేరుగా జియో-సినిమాకు కనెక్ట్ అయినట్లు స్పష్టమవుతోంది. 50 శాతం కంటే ఎక్కువ మంది వీక్షకులు మొబైల్, టీవీ రెండింటినీ ఉపయోగిస్తున్నారు. ఈ లెక్కలను బట్టి చూస్తే.. క్రికెట్ను ఎంత మంది చూస్తున్నారనే విషయం ఇట్టే అర్థమవుతుంది.



## గడ్డు కాలమే మరి..!

ప్రస్తుతం సినిమా థియేటర్లకు గడ్డుకాలం ప్రారంభం అయింది. అసలే ఓటీటీల పుణ్యమా అని ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గించేశారు. ఇక ఇప్పుడు ఐపీఎల్ వంతు వచ్చింది. ఇప్పటికే ఐపీఎల్ సీజన్ స్టార్ట్ అయింది. దీంతో పబ్లిక్ అంతా టీవీలకు అతుక్కుపోయారు. మన దేశంలో క్రికెట్ కు ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఐపీఎల్ లాంటి మ్యాచ్ లకు మంచి ఆదరణ ఉంది. దీంతో ఇప్పుడు ఈ ప్రబావం సినిమాల మీద పడింది. ఫలితంగా సినిమా కలెక్షన్లు తగ్గిపోతున్నాయి. ఐపీఎల్ కు ముందు ఎంతో కొంత వసూళ్లు రాబడుతున్న సినిమాలు ఐపీఎల్ ఎఫెక్ట్ తో డీలా పడుతున్నాయి. అంతేకాకుండా వచ్చేనెలలో టీ20 వరల్డ్ కప్ కూడా ప్రారంభం కానుండటంతో.. సినిమాలు ఇప్పట్లో రికార్డులు సాధించుకోవడం కష్టమని ఇండస్ట్రీ భావిస్తున్నది. సాధారణంగా వీకెండ్ లోనే ఎక్కువ సినిమాలు విడుదల అవుతూ ఉంటాయి. ఆ వీకెండ్ రోజుల్లో వచ్చే టాక్ ను బట్టే సినిమా కలెక్షన్లు ఆధారపడి ఉంటాయి. అయితే ఇప్పుడు ఈ ఐపీఎల్ ప్రభావం కొత్త సినిమాల వసూళ్ల పై ప్రభావం ఎక్కువగానే చూపించింది. ఈ నేపథ్యంలో కొత్త సినిమాలు విడుదల చేస్తు వాటికి ఆదరణ ఎలా ఉండదని పెద్ద సినిమాలు దాదాపుగా వాయిదా పడ్డాయి.



# బ్యాక్ గ్రౌండ్ లేదు.. బ్లాక్ బస్టర్లు ఉన్నాయి

ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా వచ్చి ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం ఎవరికైనా అంత ఆషామాషీ విషయం కాదు. ఎంత టాలెంట్ ఉన్నా, దానికి కాస్త అదృాఎష్టం కూడా తోడైతేనే ఇక్కడ రాణించగలుగుతారు. అయితే ఇటీవల కాలంలో నేటితరం యువ హీరోలు కొందరు ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా టాలీవుడ్ లో అడుగుపెట్టి, స్వయంకృాషితో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. కేవలం తమ టాలెంట్ తో అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. విభిన్నమైన





కథలను ఎంపిక చేసుకుంటూ వరుస విజయాలను అందుకుంటున్నారు. ఆ చిన్న మీడియం రేంజ్ హీరోలేవరో ఇప్పుడు చూద్దాం.

తేజ సజ్జ: చైల్డ్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాల్లో నటించిన తేజ సజ్జ.. పెద్దవాడయ్యాక 'ఓ బేబీ' చిత్రంలో నటించాడు. 'జాంబిరెడ్డి'తో హీరోగా మారి డెబ్యూతోనే హిట్టు కొట్టాడు. 'అద్భుతం' సినిమాతో ఓటీటీలో సందడి చేశాడు. ఈ ఏడాది ప్రారంభంలో 'హను-మాన్' మూవీతో బాక్సాఫీస్ వద్ద రూ. 300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి, సూపర్ హీరోగా ఎపిక్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఇప్పుడు సూపర్ యోధుడిగా 'మిరాయ్' సినిమాతో మరో సంచలనం సృాఎష్టించారని రెడీ అవుతున్నాడు

తేజ -: నెట్ ఫ్లిక్స్ ప్రైమ్ వీడియో సిద్ధు జొన్నలగడ్డ: 'జోష్' సినిమాలో చిన్న పాత్రతో తెరంగేట్రం చేసిన సిద్ధు.. కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా గుర్తింపు లేని పాత్రల్లోనే ఎక్కువగా నటించాడు. 'గుంటూరు టాకీస్' చిత్రంతో యూత్ ను ఆకట్టుకున్నాడు. 'కృష్ణ అండ్ హిజ్ లీల' సినిమాతో హీరోగా మంచి హిట్టు అందుకున్నారు. ఇక 'డీజే టిల్లు'తో ఎవరూ ఊహించని పెద్ద విజయాన్ని సాధించాడు. దానికి సీక్వెల్ గా 'టిల్లు స్క్వేర్' సినిమా తీసి రూ.125 కోట్లకుపైగా కలెక్షన్లు కొల్లగొట్టాడు. ప్రస్తుతం 'జాక్', 'తెలుసు కదా' చిత్రాల్లో నటిస్తున్న స్టార్ బాయ్.. త్వరలో 'టిల్లు క్యూబ్' మూవీ తెరకెక్కించనున్నారు. కేవలం నటనకే పరిమితం కాకుండా సొంతంగా స్టోరీలు, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ రాసుకోవడం అతని ప్రత్యేకత. - బాలీవుడ్ వేడుకలో మన ముద్దుగుమ్మలు విశ్వక్ సేన్: 'బంగారు బాబు' అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన విశ్వక్ సేన్.. 'వెళ్ళిపోమాకే'తో హీరోగా పరిచయమయ్యాడు. 'ఈ నగరానికి ఏమైంది' చిత్రంతో యూత్ కి దగ్గరయ్యాడు. తన స్వీయ దర్శకత్వంలో 'ఫలక్నుమా దాస్' మూవీ తీసి మాస్ కా దాస్ గా మారిపోయాడు. ఆ తరువాత 'హిట్' 'అశోకవనంలో అర్జున కల్యాణం' 'పాగల్', 'దాస్ కా ధమ్కీ' 'గామి'.. ఇలా వేటికవే





ప్రత్యేకమైన సినిమాలతో ఆడియన్స్ ను అలరించాడు. మే 17న 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో థియేటర్లలో సందడి చేయటానికి వస్తున్నాడు విశ్వక్. - యానిమల్ నుంచి రాముడిగా.. వ్వాటే లుక్ రణబీర్! అడివి శేష్: 'సొంతం'లో చిన్న పాత్ర పోషించిన అడివి శేష్.. తన స్వీయ దర్శకత్వంలో 'కర్మ' చిత్రం చేశాడు. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో విలన్‌గా సపోర్టింగ్ రోల్స్ చేసిన టాలెంటెడ్ యాక్టర్.. 'క్షణం' మూవీతో సత్తా చాటాడు. 'గూఢచారి', 'ఎవరు', 'హిట్' 2' 'మేజర్' వంటి బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్లు అందుకున్నాడు. స్వతహాగా కథలు, స్క్రీన్ప్లే రాసుకునే శేష్.. ప్రస్తుతం గూఢచారి సీక్వెల్ ' 2', 'డెకాయిట్' సినిమాల్లో నటిస్తున్నాడు. నవీన్ పోలిశెట్టి: 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' లో చిన్న పాత్రతో తెరంగేట్రం చేసిన నవీన్.. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' సినిమాతో హీరోగా తొలి ప్రయత్నంలోనే హిట్టు కొట్టాడు. 'ఛిచోరే'తో బాలీవుడ్ లో అడుగుపెట్టాడు. ఈ క్రమంలో 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రాలతో మంచి విజయాలను అందుకున్నాడు. త్వరలో మూడు పెద్ద నిర్మాణ సంస్థల్లో సినిమాలు చేయటానికి సిద్ధమవుతున్నాడు. నిఖిల్ సిద్ధార్థ: 'సంబరం'లో క్యారక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన నిఖిల్.. 'హ్యాపీ డేస్'తో గుర్తింపు తెచ్చుకున్నాడు. 'యువత'తో మెప్పించాడు. 'స్వామి రారా' 'కార్తికేయ' 'ఎక్కడికి పోతావు చిన్నవాడా' 'అర్జున్ సురవరం' లాంటి హిట్లు సాధించాడు. 'కార్తికేయ 2' సినిమాతో 100 కోట్ల క్లబ్ లో చేరాడు. ప్రస్తుతం 'స్వయంభూ' సినిమాలో నటిస్తున్న నిఖిల్.. 'కార్తికేయ 3' తో పాటుగా ఓ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను లైన్ లో పెట్టాడు. శ్రీ విష్ణు: 'బాణం'లో చిన్న పాత్ర పోషించిన శ్రీ విష్ణు.. కొన్నాళ్లపాటు సపోర్టింగ్ రోల్స్ తోనే నెట్టుకొచ్చాడు. 'ప్రేమ ఇష్క్ కాదల్' 'అప్పట్లో ఒకడుండేవాడు' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నాడు. హీరోగా 'మెంటల్ మదిలో' 'నీది నాది ఒకటే కథ', 'బ్రోచేవారెవరురా', 'రాజ రాజ చోర' లాంటి విజయాలు అందుకున్నాడు. గతేడాది 'సామజవరగమన' తో బ్లాక్ బస్టర్ కొట్టిన శ్రీ విష్ణు.. ఇటీవల 'ఓం భీమ్ బుష్' తో మరో సక్సెస్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు 'రాజ రాజ చోర' ప్రీక్వెల్ 'స్వాగ్' తో పాటుగా 18 సినిమాలో నటిస్తున్నాడు. సుహాస్: 'పడి పడి లేచె మనసు' లో హీరో ఫ్రెండ్ గా నటించిన సుహాస్.. కమెడియన్గా కొన్ని సినిమాలు చేశాడు. 'కలర్ ఫోటో'తో హీరోగా పరిచయమై, తొలి ప్రయత్నంలోనే మంచి సక్సెస్ సాధించాడు. 'ఫ్యామిలీ డ్రామా' 'హిట్ 2' చిత్రాల్లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర లతో ఆశ్చర్యపరిచాడు. 'రైటర్ పద్మభూషణ్' 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాలతో హిట్లు కొట్టాడు. మే 3న 'ప్రసన్న వదనం' తో ప్రేక్షకు లని పలకరించడానికి రెడీ అవుతున్న సుహాస్.. ప్రజెంట్ 'కేబుల్ చారీ', 'ఆనందరావు అడ్వెం చర్స్', 'గొర్రె పురాణం' లాంటి సినిమాలలో నటిస్తున్నాడు.








సూర్య చిత్ర

శుక్రవారం 26 ఏప్రిల్ 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు






## అఖండ2 తరువాత లెజెండ్2

నటసింహా నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఎలక్షన్ ముగిసిన అనంతరం తన తదుపరి చిత్రాలపై దృష్టి సారించనున్నారు. ఎన్నికల అనంతరం ఆయన తన హిట్ సినిమాల సీక్వెల్స్ పై దృష్టి సారించనున్నారని సమాచారం. ఎన్బీకే కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాలుగా నిలిచిన అఖండ, లెజెండ్ చిత్రాలకు సీక్వెల్స్ తెరకెక్కనున్నాయని చాలా కాలంగా గుసగుసలు వినిపిస్తుండగా అఖండ 2ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 చిత్రం లెజెండ్ విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని లెజెండ్ మేకర్స్ ఇటీవల థియేటర్లలో రీరిలీజ్ చేయగా ఫ్యాన్స్ ఫుల్ ఎగ్జయిట్ అయ్యారు. ఈ సినిమా కథాంశం ఎత్తుగడ ఎప్పటికీ ఆసక్తికరం. లెజెండ్.. శ్రీమన్నారాయణ (బాలకృష్ణ) అనే లెక్చరర్ స్టోరి. అతడు అన్యాయాన్ని సహించలేడు. చట్టాన్ని ఉల్లంఘించే దుర్మార్గుల భరతం పట్టే ధీరుడు. ఈ చిత్రంలో బాలకృష్ణతో పాటు సోనాల్ చౌహాన్, రాధికా ఆప్టే, జగపతి బాబు తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. 28 మార్చి 2014న థియేటర్లలో విడుదలై బ్లాక్ బస్టర్ విజయం సాధించింది. 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్, వారాహి చలనచిత్రం బ్యానర్లపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకర ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించారు. లెజెండ్కి ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వం వహించారు. తాజా సమాచారం మేరకు బోయపాటి లెజెండ్ సీక్వెల్ స్క్రిప్టును రెడీ చేయిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. వ్హాటే లుక్ రణబీర్ లెజెండ్ తర్వాత బాలకృష్ణ – బోయపాటి శ్రీను కలయికలో 'అఖండ' వచ్చింది. 2021 యాక్షన్ ఎంటర్టైనర్ అఖండ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల తుఫాన్ సృష్టించింది. భారీ మాస్ యాక్షన్ డ్రామాకు దర్శకత్వం వహించిన బోయపాటి శ్రీను ఇంతకుముందే సీక్వెల్ ని ప్రకటించాడు. ఇటీవల తేదేపా ఎన్నికల ప్రచారంలో బాలయ్య బిజీగా ఉండగా, బోయపాటి మరోసారి అఖండ సీక్వెల్ ని అధికారికంగా ధృవీకరించారు. ఎన్నికల తర్వాత సినిమా సెట్స్ పైకి వెళుతుందని తెలిపారు. అఖండ సీక్వెల్ సామాజిక ఫాంటసీ అంశంతో పాటు అతీంద్రియ అంశాలతో తెరకెక్కే వీలుందని టాక్. పిల్లలు నేచుర్ థ్రిల్స్ లాంటి ఎలిమెంట్స్ ఉత్కంఠ కలిగించనున్నాయని తెలిసింది. ఎన్బీకే ఈ చిత్రంలో మరో ఎగ్జయిటింగ్ అవతార్లో కనిపిస్తాడని కూడా టాక్ వినిపిస్తోంది. ఆఖండ 2లో నందమూరి బాలకృష్ణ కొన్ని హై–ఆక్టేన్ స్టంట్స్ తో అలరిస్తారని సమాచారం.



ఇప్పటికి ఉన్న సమాచారం ప్రకారం.. అఖండ 2 పూర్తయాక లెజెండ్ 2 పైనా బోయపాటి పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తారు. ఈలోగానే లెజెండ్ 2 కథాంశం కూడా రెడీ కానుందని తెలిసింది.

ప్రస్తుతం బాక్సాఫీసు చూస్తే నిస్సారంగా కనిపిస్తుంది. గత రెండు మూడు వారాలుగా ఇంట్రెస్టింగ్ సినిమా ఒక్కటీ కనిపించడం లేదు. వారం వారం చిన్న చిన్న సినిమాలు విడుదలవుతున్నాయి. కానీ ఏ ఒక్కటి ప్రక్షకులని ఇంప్రెస్ చెయ్యలేకపోతున్నాయి. టిల్లు స్క్వేర్ తరువాత ఇప్పటివరకు ప్రక్షకులు మెచ్చే సినిమా ఏది విడుదల కాలేదు. ఆ లెక్కలోనే ఏప్రిల్ నాలుగో వారంలోను చిన్న సినిమాలు క్యూకడుతున్నాయి. అందులో విశాల్ రత్నం, నారా రోహిత్ ప్రతినిధి 2 చిత్రాలు ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తున్నాయి.

ఈ వారం ఓటీటీలలో కాస్త ఆసక్తికర సినిమాలు ప్రేక్షకుల ముందుకు కనిపిస్తున్నాయి, వాటితో పాటుగా యధా విధిగా కొత్త కొత్త వెబ్ సీరీస్‌లు విడుదలవుతున్నాయి.

ఈ వారం ఓటీటీలో రిలీజవుతున్న చిత్రాలు, వెబ్‌సిరీస్‌లు ఇవే.

నెట్‌ఫ్లిక్స్ః డెడ్ బాయ్ డిటెక్టివ్స్, టిల్లు స్క్వేర్

అమెజాన్ ప్రైమ్ః దిల్ దోస్తీ డైలమా,

బుక్ మై షోః కుంగ్‌ఫూ పాండా4 (యానియేషన్)

డిస్నీ ప్లస్ హాట్ స్టార్ః భీమా, క్రాక్





# శ్రీరంజని




**శ్రీరంజని (సీనియర్)గా ప్రసిద్ధి చెందిన మంగళగిరి శ్రీరంజని తెలుగు నటీమణులలో మొదటి నాయక. ఈమె జననం 1906. ఈవిడ మరో ప్రముఖ నటి శ్రీరంజని (జూనియర్)కు అక్క మరియు దర్శకుడు ఎం.మల్లికార్జునరావుకు తల్లి. 1906 లో గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట మండలంలోని మురికిపూడి గ్రామంలో జన్మించిన ఈమె 1920, 1930లలో గ్రామోఫోన్ కంపెనీ ఆఫ్ ఇండియా వారు విడుదలచేసిన నాటకాలను రికార్డులలో గాయనిగా తన ప్రైవేటు గీతాల ద్వారా ప్రసిద్ధి పొందారు.**

శ్రీరంజని చిత్రాలలో నటించకముందు పౌరాణిక నాటకాలలో అభిమన్యుడు, సత్యవంతుడు, కృష్ణుడు వంటి పురుష పాత్రలు వేసేవారు. ఆవిడ కృష్ణ విలాస నాటక సమాజం లో సభ్యురాలుగా ఉండేవారు. శ్రీరంజని బెజవాడ హనుమాన్ దాసు గారి దగ్గర సంగీతం నేర్చుకుంది. మహాకవి కాళిదాసు (1960), ప్రమీలార్జునీయం (1965) వంటి చిత్రాల నిర్మాత కె.నాగమణి గారు కూడా హనుమాన్దాసు గారి దగ్గరే హార్మోనియం నేర్చుకున్నారు. శ్రీరంజని నాటకాలలో నటిస్తున్నప్పుడు నాగుమణి గారు హార్మోనియం వాయించేవారు. పరిచమయిన కొన్నాళ్ళకి వారిద్దరు భార్యాభర్తలయ్యారు. వారికి ఇద్దరు పిల్లలు కలిగారు. శ్రీరంజని తను చనిపోయేముందు పిల్లల సంరక్షణార్థం తన భర్తను తన చెల్లెలు మహాలక్ష్మిని పెళ్ళి చేసుకోమని చెప్పారు. తర్వాత ఆమె పేరును కూడా శ్రీరంజనిగా మార్చారు. ఆవిడ శ్రీరంజని జూనియర్‌గా ప్రసిద్ధి పొందారు, అందువలనే శ్రీరంజనికి సీనియర్ శ్రీరంజని అని పేరు వచ్చింది.

## రంగస్థల జీవితం

శ్రీరంజని మేనత్తలు నాట్యము చేసేవారు, పాడేవారు. శ్రీరంజనికి ఉత్సాహం కలిగి వారిదగ్గరే ప్రాథమిక పాఠాలు నేర్చుకుంది. రాధాకృష్ణ, శశిరేఖాపరిణయం, సావిత్రి, కనకతార, ఉషాపరిణయం మొదలైన నాటకాలు శ్రీరంజనికి పేరు తెచ్చాయి. అవసరాన్ని బట్టి ఆవిడ నాటకాలలో మగవేషాన్ని వేసేది. శశిరేఖాపరిణయంలో శశిరేఖ వేసేది, అభిమన్యుడు వేసేది, రాధాకృష్ణలో రాధ, కృష్ణ రెండూ పాత్రలు వేసేది. ఆమెది మంచి గాత్రమని హెచ్.ఎమ్.వి. గ్రామఫోను సంస్థ ఆమెతో ఒప్పందం కుదుర్చుకుని ఎన్నో గ్రామఫోను రికార్డులలో పాడించింది.

శ్రీరంజనికి ప్రయత్నం లేకుండానే సినిమాలో నటించడానికి అవకాశం వచ్చింది. హెచ్.ఎమ్.వి వారు రిహార్సల్సుకని శ్రీరంజనిని బెజవాడ తీసుకువెళ్ళారు. ఆ సమయంలో సి.పుల్లయ్యగారు లవకుశ చిత్రం ఆరంభించడానికి నటుల కోసం వెతుకుతున్నారు. ఆ చిత్రంలో శ్రీరామునికి పాత్రకి పారుపల్లి సుబారావునీ, వాల్మీకి పాత్రకి పారుపల్లి సత్యనారాయణనీ నిర్ణయించగా వారి ద్వారా శ్రీరంజని గురించి తెలుసుకున్నారు. అలా శ్రీరంజనికి సీతపాత్ర ఖరారు అయ్యింది. శ్రీరంజని, నాగుమణి ముందు గ్రామఫోను రికార్డింగు నిమిత్తం బెంగళూరు వెళ్ళి అక్కడి నుండి లవకుశ షూటింగ్ కోసం కలకత్తా వెళ్ళారు. లవకుశతో శ్రీరంజనికి శోకపాత్రలే ఎక్కువ వచ్చాయి. మాయాబజార్ (1936)లో సుభద్ర, సతీ తులసి (1937)లో పార్వతి, సారంగధర (1937)లో రత్నాంగి, చిత్రనళీయం (1938)లో దమయంతి, శ్రీకృష్ణలీలలు (1935)లో దేవకి, నరనారాయణ (1937)లో గయుని భార్య, మార్కండేయ (1938)లో మరుద్వతి, వరవిక్రయం (1939)లో భ్రమరాంబ ఆమెకు లభించిన ముఖ్య పాత్రలు. ఈ తొమ్మిది చిత్రాలే శ్రీరంజని నటించిన చిత్రాలు. వీటిలో వరవిక్రయం ఒక్కటే సాంఘికం మిగాతావన్నీ పౌరాణిక చిత్రాలే. ఈ తొమ్మిది చిత్రాల తోనే ఆవిడ మేటితారగా ఎదిగారు. ఆవిడ సినిమాలలోకి వచ్చిన తర్వాత కూడా నాటకాలలో నటించడం మానలేదు. పాట, పద్యం మాత్రమేకాకుండా హావభావాలు ప్రకటించడంలోనూ శ్రీరంజనికి మంచి పేరుండేది. ఆమెది చక్కటి ఉచ్ఛారణ అని, చక్కని భాష అనీ ప్రేక్షకులు చెప్పుకునేవారు. శ్రీరంజని చివరి చిత్రం వరవిక్రయము (1939)

నాటకాలలో నటించినవారికంటే చలనచిత్రాలలో నటించిన వారికే ఆకర్షణ ఎక్కువ. రంగస్థలం నుండి చలనచిత్రరంగంలోకి ప్రవేశించిన సి.ఎస్.ఆర్, గగ్గయ్య, కన్నాంబ వంటి వారితోటే ప్రేక్షకాదరణ మొదలైంది. ఐతే ఆరాధన, అభిమానం మాత్రం శ్రీరంజనితోనే మొదలయ్యాయి. తెలుగులో మొదటి బాక్సాఆఫీసు చిత్రంగా చెప్పుకోవలసిన లవకుశ (1934) లో శ్రీరంజని సీత పాత్ర ధరించింది. సినిమాతో పాటు శ్రీరంజనికీ ప్రేక్షకాదరణ లభించింది. ఆ చిత్రంలో సీతాదేవి కష్టాలను చూసి ప్రేక్షకులు కన్నీళ్ళ పర్యంతమయ్యేవారు, సాక్షాత్తు సీతమ్మే తెరమీదకి దిగివచ్చినట్టు నమ్మేవారు. శ్రీరంజనికి ఇదే తొలి చిత్రం అంతకుముందు రంగస్థలనటి. ఈవిధంగా తొలి చిత్రంతోనే గ్లామరు, ఆరాధన సంపాదించుకున్న మొదటి నటి శ్రీరంజని.

లవకుశ విజయవంతంగా ప్రదర్శితమవుతున్న రోజుల్లో ఆమేకు అనేక చోట్ల సన్మానాలు జరిగాయి. ప్రజలు శ్రీరంజనికి పసుపుకుంకుమలు ఇచ్చి నమస్కారాలు పెట్టేవారు, కొందరు పాదనమస్కారాలు చేసి చీరిచ్చేవారు. సొంతవూరులో ఇంట్లో ఉన్నప్పుడు కూడా ఆమెను అభిమానులు వెళ్ళి గుడి దేవతను ఆరాధించినట్టు, పళ్ళు, పువ్వులు, పాలు ఇచ్చి దండాలు పెట్టేవారు. మద్రాసులోని క్రౌన్టాకీసులో లవకుశ శతదినోత్సవం జరిగింది, ఆ ఉత్సవంలో కాశీనాథుని నాగేశ్వరరావు పం తులు, మద్రాసు గవర్నరు, జైపూరు మహారాజావారు పాల్గొని చిత్రాన్ని, దర్శకుడు సి.పుల్ల య్యని, నటవర్గాన్ని ప్రసంసించారు. ఆ సంధర్భంలో శ్రీరంజనికి స్వర్ణపతకం బహుకరించారు.

1939 సంవత్సరంలో క్యాన్సర్ వ్యాధి బారిన పడిన శ్రీరంజని అదే సంవత్సరం తన స్వగ్రామంలో పరమపదిం చారు. అప్పుడు ఆమె వయసు కెవలం 33. ఆమె మరణవార్తకి పత్రికలు ప్రాముఖ్యం ఇచ్చి చిన్న వయస్సులోనే పెద్ద తార రాలి పోయిందంటూ రాశాయి. సీతాదేవిగా శ్రీరంజనిని చూసి కన్నీళ్ళు పెట్టుకున్న ప్రేక్షకులు ఆమె మరణవార్త విని మరింత శోకించారు.







ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# శబరి సీట్ ఎడ్జ్ థ్రిల్లర్



వెర్సటైల్ యాక్టర్ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'శబరి' మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానున్న సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ తెలుగు మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

**శబరి ప్రయాణం ఎలా, ఎప్పుడు మొదలైంది?**

'క్రాక్'కు సంతకం చేయడానికి ముందు 'శబరి' కథ విన్నా. నాకు బాగా నచ్చింది. కథపై నమ్మకంతో ఈ సినిమా చేస్తానని చెప్పాను. అయితే, షూటింగ్ చాలా రోజుల తర్వాత స్టార్ట్ చేశా. టిపికల్ రెగ్యులర్ నెగిటివ్ షేడ్ రోల్ కాకుండా కొత్త పాత్ర చేశా. ఆర్టిస్టుగా నేను ఈ పాత్ర చేయగలనని దర్శక నిర్మాతలు నమ్మారు. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేయడానికి వాళ్లు ముందుకు వచ్చారు. అందుకు వాళ్లను మెచ్చుకోవాలి. ఖర్చు విషయంలో నిర్మాత రాజీ పడకుండా సినిమా తీశారు. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది.

**దర్శక నిర్మాతలు కొత్తవాళ్లు... ఈ సినిమా చేయడం రిస్క్ అనిపించలేదా?**

లైఫే రిస్క్ అండీ. హిట్టూ ఫ్లాపులను ఎవరూ జడ్జ్ చేయలేరు. 'హనుమాన్' చిన్న సినిమా అనుకున్నారు. పెద్ద హిట్ అయ్యింది. 'నాంది', 'కోట బొమ్మాళీ పీఎస్' సినిమాలు అంత మంచి విజయాలు సాధిస్తాయని ఊహించలేదు. మేం ఒక డిఫరెంట్ సినిమా చేశాం. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**కొత్త నిర్మాతలు ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు కొన్ని భయాలు ఉంటాయి. నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మీకు ఎలాంటి నమ్మకాన్ని కలిగించారు?**

'శబరి' ప్రెస్మీట్ చూస్తే అందరూ నిర్మాత గురించి మాట్లాడారు. ఎందుకంటే... ఆయన జెన్యూన్ పర్సన్. ఎవరినీ చీట్ చేసే మెంటాలిటీ లేదు. అడగక ముందు పేమెంట్ వస్తుంది. బడ్జెట్ దాటినా మధ్యలో వదలకుండా సినిమా పూర్తి చేశారు.

**గణేష్ వెంకట్రామన్ సినిమాలో మీకు అపోజిట్ క్యారెక్టర్ చేశారా? మీ మధ్య యాక్షన్ సీన్లు ఉన్నాయా?**

సినిమాలో చూడండి. స్క్రీన్ ప్లే డ్రివెన్ సినిమా 'శబరి'. ప్రేక్షకులకు కొత్త థ్రిల్ ఇస్తుంది. డిఫరెంట్ యాక్షన్ ఉంటుంది. నేచురల్ ఫైట్ సీక్వెన్సులు ఉంటాయి.

**యాంగ్రీ విమన్ రోల్స్, హీరోతో ప్యారలల్ రోల్స్ చేస్తున్నారు. ఈ సమయంలో తల్లి పాత్ర అంటే ఎలా ఫీలయ్యారు?**

నా తొలి సినిమా 'పోడా పోడి'లో మదర్ రోల్ చేశా. 'పందెం కోడి 2'లో చేశా. నేను ఓ యాక్టర్. నచ్చిన క్యారెక్టర్ వచ్చినప్పుడు చేస్తాను. ఇమేజ్ వంటివి పట్టించుకోను. సినిమాలో ప్రేక్షకులకు ఏం చూపిస్తే అది యాక్సెప్ట్ చేస్తారు. కంటెంట్ బావుంటే ప్రేక్షకులు సినిమా చూస్తారు.

**'శబరి' సినిమాలో మీ రోల్ ఏమిటి? ఛాలెంజింగ్ అనిపించిన మూమెంట్?**

యాంగ్రీ యంగ్ లేడీ కాదు. ఓ సాధారణ అమ్మాయి. భర్తతో సమస్యల కారణంగా, అతని నుంచి వేరుపడి కుమార్తెను ఒంటరిగా పెంచుతుంది. ఆమెకు ఏమైంది? అనేది కథ. సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేసే అవకాశం లభిం చింది. లౌడ్ మూమెంట్స్ ఉండవు. కుమార్తెను కాపాడుకునే టప్పుడు తల్లికి వచ్చే కోపం వేరు, సాధార ణంగా వచ్చే కోపం వేరు. డిఫరెంట్ యాంగర్ చూపించే అవకాశం వచ్చింది. మదర్ అండ్ డాటర్ కనెక్షన్ మూవీలో హైలైట్ అవు తుంది. కూతుర్ని కాపాడుకోవడం కోసం తల్లి ఏం చేసిందనేది కథ.

**మెయిన్ లీడ్ చేసేటప్పుడు ప్రెజర్ ఏమైనా ఉంటుందా?**

హిట్టూ ఫ్లాపులు నా చేతుల్లో లేవు. ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. వాళ్లకు మంచి సినిమాలు ఇవ్వాలనే ప్రెజర్ ఉంది. ప్రేక్షకులు నచ్చే విధమైన నటన ఇవ్వాలనే ప్రెజర్ ఉంది. థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుడు ఆమె పెర్ఫార్మన్స్ బాలేదని అనుకోకూడదు.





**నిర్మాతకు మరో సినిమా చేస్తానని మాటిచ్చారట?**

చేస్తాను. మంచి కథతో వస్తే తప్పకుండా చేస్తా.

**మీ సినిమాల గురించి కాబోయే భర్త నికోలయ్ ఏం చెబుతారు?**

బాలేదంటే బాలేదని చెబుతారు. బావుందంటే బావుందని చెబుతారు. ఆయనకు బాలేదని చెప్పే అవకాశం లేదు (నవ్వులు). ఇప్పటి వరకు బావుందని చెప్పారు.

**పెళ్లి ఎప్పుడు?**

ఈ ఏడాది ఉంటుంది.

**నెక్స్ ఏమి సినిమాలు?**

'కూర్మ నాయకి' సినిమా విడుదలకు సిద్ధమైంది. తమిళంలో ధనుష్ గారి సినిమాతో పాటు మరో సినిమా చేస్తున్నా. కన్నడలో సుదీప్ గారి 'మ్యాక్స్' చేశా. మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. కన్ఫర్మ్ అయ్యాక ఆ వివరాలు చెబుతా.

# కల్కి జీతాలు.. అసలు లెక్కలు భారీగానే?





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబోలో కల్కి 2898 ఏడీ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హిందూ పురాణాల స్ఫూర్తితో సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ జోనర్ లో ఈ మూవీ రూపొందుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై పాన్ ఇండియా లెవల్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది. సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. కానీ ఈ మూవీ రిలీజ్ పై సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది ఇది కిక్కిచ్చే డీల్ అయితే ఈ సినిమాను రూపొందిస్తున్న ప్రముఖ బ్యానర్ వైజయంతీ మూవీస్.. తమకు బాగా కలిసొచ్చిన మే9వ తేదీన కల్కిని విడుదల చేయనున్నట్లు ఎప్పుడో ప్రకటించేసింది. జగదేక వీరుడు అతిలోక సుందరి, మహానటి అదే రోజున విడుదల అయ్యి మంచి హిట్ అయ్యాయి. దీంతో కల్కిని కూడా అప్పుడే రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ మే 13వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ సందర్భంగా కల్కి రిలీజ్ వాయిదా పడడం పక్కానే. ఇప్పుడు కల్కి కొత్త రిలీజ్ డేట్ పై మేకర్స్ మల్లగుల్లాలు పడుతున్నారు. మే 30వ తేదీన రిలీజ్ చేయాలని డిస్ట్రిబ్యూటర్లు కోరుతుండగా.. జూన్ లో విడుదల చేయాలని మేకర్స్ అనుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు. అయితే ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల అమితాబ్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. ఇవ్వబోతున్న స్టార్ హీరో ఇప్పుడు కల్కి సినిమాకు గాను వీరందరి రెమ్యునరేషన్స్ పై నెట్టింట జోరుగా చర్చ సాగుతోంది. ఈ మూవీని వైజయంతీ బ్యానర్ రూ.600 కోట్లతో రూపొందిస్తున్నట్లు టాక్. అయితే ప్రొడక్షన్ కాస్ట్ కన్నా.. నటీనటుల రెమ్యునరేషన్లకే ఎక్కువ ఖర్చు అయినట్టు తెలుస్తోంది. దాదాపు రూ.250 కోట్లు.. కేవలం నటీనటుల కోసం ఖర్చు చేసినట్లు సమాచారం. ఈ మూవీకి గాను ప్రభాస్ భారీ స్థాయిలో పారితోషికం అందుకున్నట్లు తెలుస్తోంది. బాహుబలి తర్వాత ప్రభాస్ రేంజ్ బాగా పెరిగిన విషయం తెలిసిందే. అందుకు తగ్గట్లు కల్కి మేకర్స్ ఆయనకు రూ.150 కోట్లను రెమ్యునరేషన్ గా ఇచ్చినట్లు టాక్. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కు చెరో రూ.20 కోట్ల రేంజ్ లో ఇచ్చినట్లు తెలుస్తోంది. దీపికా పదుకొణె రూ.20 కోట్లు, దిశా పటానీ రూ.5 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. మొత్తంగా భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో, బాక్సాఫీస్ వద్ద ఎలాంటి లాభాలు సంపాదిస్తుందో చూడాలి.


# అడ్డంగా బుక్కైన తమన్నా.. కోర్టుకి ఏం చెప్పబోతుంది



**మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో నటి తమన్నాకి మహరాష్ట్ర సెల్ సమన్లు జారీ చేసింది. మహదేవ్ అనుబంధ యాప్ అయిన పెయిర్ ప్లే యాప్ ని ప్రమోట్ చేసినందుకు గాను కోర్టు ఆమెకి సమన్నలు జారీ చేసింది. గత ఏడాది జరిగిన ఐపీఎల్ లో అక్రమంగా పెయిర్ ప్లే యాప్ ద్వారా ప్రసారం చేసారని ..ఆ కారణంగా వయోకామ్ సంస్థకు కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లు కేసు ఫైల్ అయింది. ఈనెల 29న తమన్నా విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.**

డీల్ ఇదే కేసులో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కి కూడా నోటీసులు అందాయి. ఏప్రిల్ 23 విచారణకు రావాలని ఆదేశించినా ఆయన హాజరు కాలేదు. విదేశాల్లో ఉన్న కారణంగా హాజరు కాలేనని తన స్టేట్ మెంట్ ని రికార్డు చేయడానికి మరో తేదీ ఇవ్వాలని కోర్టును కోరారు. మరి తమన్నా ఈ కేసులో హాజరవుతుందా? లేదా? అన్నది చూడాలి. తమన్నా కెరీర్ లో ఇంతవరకూ ఎలాంటి వివాదాల్లోనూ చిక్కుకోలేదు. తొలిసారి పెయిర్ ప్లే యాప్ కారణంగా ఆమె ప్రతిష్టకి భంగం ఏర్పడింది. నటిగానూ ఆమెకు ఎంతో మంచి గుర్తింపు ఉంది. దర్శక-నిర్మాతలతో గానీ...హీరోలతో గానీ ఎలాంటి వివాదాల్లోనూ ఆమె పేరు వినిపించలేదు. అంతా కామ్ గోయింగ్ హీరోయిన్ గా భావిస్తారు. మరి ఈ కేసులో తమన్నా ప్రమేయం ఎంతవరకూ ఉందో? కోర్టు నిర్ధారించాల్సి ఉంటుంది. ఇక తమన్నా సినిమాల సంగతి చూస్తే క్షణం తీరిక లేకుండా గడువుతుంది. కోలీవుడ్..బాలీవుడ్..టాలీవుడ్ అంటూ మూడు భాషల్ని దున్నేస్తుంది. తమిళ్ లో ఆరణ్మనై-4 లో నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూట్ పూర్తయింది. హిందీలో 'వేద'..'స్త్రీ-2' లో నటిస్తోంది. తెలుగులో ఆమె మెయిన్ లీడ్ లో 'ఓదెల-2' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన తమన్నా లుక్ అభిమానుల్ని ఆకట్టుకుంది. తమన్నా కెరీర్ లో తొలి లేడీ ఓరియేంటెడ్ చిత్రమిది. ఈ సినిమా హిట్ అయితే తమన్నా కొత్త జర్నీ స్టార్ట్ అయినట్లే. ఫీమేల్ సెంట్రిక్ చిత్రాలతోనూ సత్తా చాటుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.


# రాజమౌళి.. సెంథిల్‌కు మధ్య ఏమైంది..?





మగధీర, ఈగ, బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి సినిమాలతో రాజమౌళి లాగే సెంథిల్ సైతం ప్రపంచ స్థాయికి ఎదిగిపోయాడు. హాలీవుడ్ టెక్నీషియన్లు సైతం తన పనితనాన్ని మెచ్చుకున్నారు. రాజమౌళితో అంత మంచి సింక్ ఉన్న సెంథిల్.. మహేష్ బాబుతో జక్కన్న తీయబోయే కొత్త చిత్రానికి పని చేయట్లేదనే వార్త నిన్నట్నుంచి సంచలనం రేపుతోంది. ఏ రకంగా చూసినా రాజమౌళిని సెంథిల్.. సెంథిల్ను రాజమౌళి వదిలే పరిస్థితే కనిపించదు. సెంథిల్ కాకుండా మరో సినిమాటోగ్రాఫర్ రాజమౌళి విజన్ను అర్థం చేసుకోగలడా అన్నది డౌట్.

రాజమౌళి సినిమా మొదలవుతోందంటే.. కొందరు టెక్నీషియన్లు ఫిక్స్ అన్నట్లే ఉంటుంది. రాజమౌళి సంగీతం అందిస్తే.. రమ రాజమౌళి కాస్ట్యూమ్స్ వ్యవహారం చూసుకుంటుంది. శ్రీనివాస్ మోహన్ వీఎఫెక్స్ బాధ్యతలు నిర్వర్తిస్తాడు. ఇక ఛాయాగ్రహణం ఆటోమేటిగ్గా సెంథిల్ కుమార్ చేతుల్లోకి వెళ్తుంది. సై రోజుల నుంచి ఈ తమిళ టెక్నీషియన్తో రాజమౌళి అనుబంధం కొనసాగుతోంది. మన దర్శక ధీరుడి విజన్ను సరిగా అర్థం చేసుకుని.. ఆయన కోరుకున్న స్థాయిలో కెమెరాతో మాయాజాలం చేయగల, అద్భుత ప్రపంచాలను సృష్టించగల నైపుణ్యం సెంథిల్కే సొంతం.



అదే సమయంలో రాజమౌళి సినిమాతో సెంథిల్కు వచ్చే పేరు ఇంకెక్కడా రాకపోవచ్చు. అయినా మహేష్ సినిమాకు సెంథిల్ ఎలా దూరమవుతున్నాడో అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కానీ ఈ ఎడబాటు వెనుక కారణం వేరు అని సమాచారం. ఇద్దరి మధ్య విభేదాల్లాంటివేమీ లేవట. సెంథిల్ ఎప్పట్నుంచో దర్శకుడు కావాలని అనుకుంటున్నాడు. స్క్రిప్ట్ కూడా రెడీ చేసుకుని నిర్మాతలను కూడా సెట్ చేసుకున్నాడు.

కానీ, రాజమౌళి సినిమాలతో ఏళ్లకు ఏళ్లు ట్రావెల్ చేస్తుండటం వల్ల తన కలను నెరవేర్చుకోలేకపోతున్నాడు. తన డ్రీమ్ అలా అలా వాయిదా పడుతూ వెళ్లిపోతోంది. రాజమౌళితో సినిమా అంటే ఒక్కోదానికి మూణ్నాలుగేళ్లు ట్రావెల్ చేయాలి. ప్రి ప్రొడక్షన్ దశ నుంచి పూర్తిగా ఇన్వాల్వ్ కావాలి. మహేష్ సినిమా చేయాలని ఉన్నా.. దానికి కమిట్మెంట్ ఇస్తే తన కలను ఇంకో మూణ్నాలుగేళ్లు వాయిదా వేసుకోవాల్సిందే అని భావించి సెంథిల్ ఈ చిత్రం వరకు బ్రేక్ తీసుకోవాలని అనుకున్నాడట. త్వరలోనే సెంథిల్ దర్శకత్వంలో సినిమాను కూడా అనౌన్స్ చేస్తారని.. దానికి రాజమౌళి నుంచి కూడా సహకారం ఉంటుందని సమాచారం.

# ఎస్ ఎస్ ఎమ్‌బి 29 ఇంట్రెస్టింగ్ అప్‌డేట్



సూపర్ స్టార్ మహేష్- రాజమౌళి కాంబినేషన్ లో పాన్ ఇండియా చిత్రానికి సమాయత్తమవుతోన్న సంగతి తెలిసిందే. వేసవి పూర్తవ్వగానే రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారు. దానికి సంబంధించిన బ్యాకెండ్ వర్క్ అంతే వేగంగా జరుగుతోంది. తాజాగా సినిమాకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి లీకైంది. తొలి షెడ్యూల్ హైదరాబాద్ గచ్చిబౌలి సమీపంలోనూ అల్యూమినయం ఫ్యాక్టరీలోనే ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ సినిమాకి సంబంధించి కొన్ని భారీ సెట్లు నిర్మిస్తున్నారుట. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో సెట్ల నిర్మాణం జరుగుతున్నట్లు తెలుస్తోంది.

అల్యూమినియం ఫ్యాక్టరీతో రాజమౌళితో విడదీయరాని బంధం. ఆయన ఏ సినిమా షూటింగ్ చేసినా అక్కడ తప్పకుండా సెట్లు నిర్మించి పనిచేస్తుంటారు. 'బాహుబలి'..'ఆర్ ఆర్ ఆర్' చిత్రాలకు అలాగే చేసారు. ఆ స్పాట్ నే తన సొంత ఇంటిగానే మలుచుకున్నారు. సెట్స్ పక్కనే రమారాజమౌళి ఉండేందుకు వీలుగా చిన్న గెస్ట్ హౌస్ ని కూడా నిర్మించుకుని అక్కడ షూట్ మొత్తం పూర్తయ్యేవరకూ ఉన్నారు. తాజాగా మహేష్ సినిమా కోసం అక్కడే ఉంటారని తెలుస్తోంది. రెగ్యులర్ షూటింగ్ కంటే ముందు థీమ్ షూట్ ఒకటి చేయాల్సి ఉంది.

అది అల్యూమినియం ఫ్యాక్టరీలోనూ షూట్ చేస్తారు. అలాగే స్టోరీ డిస్కషన్ కి సంబంధించి దుబాయ్ లో రాజమౌళి-మహేష్ మధ్య డిస్కషన్ కూడా జరిగింది. అయితే అక్కడ భారీ వరద కారణంగా మధ్యలో ఉండిపోయింది.

ఆ పనులిప్పుడు హైదరాబాద్ లో ముగించనున్నారు. అలాగే అవసరమైన వర్క్ షాప్ లు కూడా నిర్వహించాల్సి ఉంది. ఇవన్నీ కూడా సమ్మర్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం రాజమౌళి ఆ పనుల్లోనే బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. మే ముగింపుకల్లా ఆ పనులన్నీ పూర్తవుతాయని సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోంది.

జూన్ చివర్లో గానీ...జులై మొదటి వారంలో గానీ షూట్ కి సంబంధించి అధికారిక సమాచారం వెలువడనుందని తెలిసింది. ఈలోపు ఏపీలో ఎన్నికలు కూడా పూర్తవుతాయి...ఫలితాలు రిలీజ్ అవుతాయి. కాబట్టి జనాల దృష్టంతా అప్పటికల్లా రాజమౌళి సినిమాపైనే పడుతుంది. యధావిధిగా పవన్ కళ్యాణ్ కూడా కమిట్ అయిన సినిమాల షూటింగ్ తిరిగి మొదలు పెడతారు.

# అక్కడ సినిమా టికెట్ రేటు రూ.30

గడచిన పదేళ్లలో సినిమా టికెట్ల రేట్లు విపరీతంగా పెరిగాయి. సౌత్ ఇండియాతో పాటు నార్త్ ఇండియాలో కూడా భారీగా పెరిగిన టికెట్ల రేట్ల కారణంగా గతంలో మాదిరిగా జనాలు థియేటర్లకు వెళ్లాలి అంటే భయపడే పరిస్థితి ఉంది. అందుకే ఈ మధ్య కాలంలో థియేటర్లకు జనాలు వెళ్లడం అనేది చాలా తక్కువ అయ్యింది. సినిమా విడుదల అయిన మొదటి వారం లేదా రెండు వారాల పాటు ప్రేక్షకులు థియేటర్లకు కొందరు వెళ్తున్నారు. మల్టీప్లెక్స్ లో ఒక ఫ్యామిలీ సినిమాకు వెళ్లాలి అంటే రెండు నుంచి మూడు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో సినిమాను థియేటర్‌లో కంటే ఓటీటీలో చూడటం ఉత్తమం అని ప్రేక్షకులు భావిస్తున్నారు. సౌత్ ఇండియాలో థియేటర్లకు జనాలు కొంతమంది అయినా వస్తున్నారు. కానీ ఉత్తర భారతంలో థియేటర్ల పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ హిట్ టాక్ వచ్చిన సినిమాలకు కూడా వంద కోట్ల వసూళ్లు నమోదు అవ్వని పరిస్థితి. స్టార్ హీరోల సినిమాలు, క్రేజీ సినిమాలు కూడా పాతిక నుంచి ముప్పై కోట్ల వసూళ్లు మాత్రమే రాబడుతున్నాయి. థియేటర్ల మెయింటెన్స్ కి సరిపోను కూడా డబ్బు రావడం లేదని ఎగ్జిబీటర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూత పడ్డాయి. కొన్నింట టికెట్ల రేట్లు తగ్గించి ప్రేక్షకులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. హీరో గతంలో మాదిరిగా చాలా థియేటర్లు తక్కువ రేటుకు టికెట్లను ఇవ్వడం ద్వారా కనీసం మెయింటెన్స్ అయినా వస్తుందని థియేటర్ యాజమ న్యాలు భావిస్తున్నాయి. ఆగ్రా తో పాటు రాజస్థాన్ లోని పలు థియేటర్లలో రూ.30 లకే టికెట్లను ఇస్తున్నారు. భవిష్యత్తులో మల్టీప్లెక్స్ లు కూడా వాటి టికెట్ల రేట్లు తగ్గించే పరిస్థితులు రావచ్చు. ప్రస్తుతానికి సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూత పడుతున్నాయి. కానీ ముందు ముందు రోజుల్లో మల్టీప్లెక్స్ లకు కూడా గడ్డు పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని, ఈ పరిస్థితులు మారాలంటే మేకింగ్ ఖర్చులు తగ్గాలి, టికెట్ల రేట్లు తగ్గాల్సిన అవసరం ఉంది.




# అక్కడ ఇక్కడ ఆమెకు అడ్డు లేకుండా పోయిందే



**అదేంటో కానీ సౌత్ లో అనూహ్యంగా సీనియర్ హీరోయిన్స్ హవా మొదలైంది. స్టార్ హీరోయిన్స్ గా ఒకప్పుడు స్టార్స్ అందరితో నటించి సూపర్ అనిపించుకున్న స్టార్ హీరోయిన్స్ కాస్త పాత పడుతున్నా కొద్దీ వారి కెరీర్ గ్రాఫ్ పడిపోతూ వస్తుంది. ఆ టైంలో తమ స్పెషాలిటీ చాటుతూ వెరైటీ సినిమాలు చేస్తూ వస్తారు. తమ దాకా వచ్చిన కమర్షియల్ సినిమాలు చేస్తూ తమ ప్రత్యేకత చాటేలా ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు చేస్తుంటారు.**

అందుకే కొందరు హీరోయిన్స్ రెండు దశాబ్ధాలుగా కూడా కెరీర్ స్ట్రాంగ్ గా కొనసాగిస్తుంటారు. అయితే మధ్యలో కొన్నాళ్లు టైం కలిసి రాకపోయినా అదే స్ట్రాంగ్ బిలీఫ్ తో ప్రయత్నిస్తుంటే మాత్రం మళ్లీ అవకాశాలు క్యూ కట్టేస్తుంటాయి. ప్రస్తుతం సౌత్ లో సీనియర్ హీరోయిన్స్‌లో సూపర్ ఫాంలో ఉన్న బ్యూటీ త్రిష. నయనతార కాస్త స్లో అయిన వెంటనే త్రిష స్పీడ్ అందుకోవడంతో అమ్మడికి వరుస ఛాన్సులు వస్తున్నాయి. కోలీవుడ్ లో దాదాపు నయనతారకు ప్రత్యామ్నాయంగా మారిన త్రిష టాలీవుడ్ లో కూడా దూసుకెళ్తుంది. తమిళంలో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్న త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర సినిమా చేస్తుంది. ఈ సినిమాతో అమ్మడు తెలుగులో తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. కోలీవుడ్ లో బిజీగా ఉండటం వల్ల తెలుగు ఆఫర్లను కాదనుకున్న త్రిష ఇప్పుడు తెలుగు పరిశ్రమ పాన్ ఇండియా లెవెల్ లో చేస్తున్న ప్రభంజనం చూసి ఇక్కడ అవకాశాలకు ఓకే అనేస్తుంది. విశ్వంభర మాత్రమే కాదు త్రిష లైన్ లో రెండు భారీ తెలుగు ప్రాజెక్టులు ఉన్నాయని తెలుస్తుంది. ఓ పక్క కోలీవుడ్ లో కూడా త్రిష సూపర్ ఫాం కొనసాగిస్తుంది. విశ్వంభర హిట్ అయితే మాత్రం త్రిష తెలుగులో మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. త్రిష తో పాటు అనుష్క, కాజల్ కూడా అక్కడ ఇక్కడ అని తేడా లేకుండా వరుస ఆఫర్లు అందుకుం టున్నారు. నయనతార, కాజల్ ఉన్నా వాళ్లకు ఆల్రెడీ పెళ్లై పిల్లలు కూడా ఉన్న కారణంగా త్రిషని ఫస్ట్ ఛాయిస్ గా తీసుకుంటున్నారు. వారందరితో పోల్చితే త్రిష ఒక అడుగు ముందు ఉందని చెప్పొచ్చు. త్రిష ఈ ఫాం చూసి ఆమెను అభిమానించే తెలుగు ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. సీనియర్ స్టార్స్ మాత్రమే కాదు పాన్ ఇండియా హీరోలతో కూడా త్రిష నటిస్తే చూడాలని వారు కోరుతున్నారు.

# నైజాం రికార్డుల గోల.. మళ్ళీ కొట్టేది ఎవరో..

టాలీవుడ్ ఇండస్ట్రీలో నైజాం ఏరియాకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. తెలంగాణ ప్రాంతం అంతా కూడా నైజాం ఏరియాగా వస్తుంది. ఈ ప్రాంతంలో సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంటే ఖచ్చితంగా ఆ మూవీ సూపర్ హిట్ క్యాటగిరీలోకి వెళ్తుంది. మన స్టార్ హీరోల సినిమాలకి సంబంధించిన నైజాం ఏరియా రైట్స్ కోసం భారీ పోటీ ఉంటుంది. సినిమా హిట్ టాక్ సొంతం చేసుకుంటే దానికి తగ్గట్లుగానే కలెక్షన్స్ రికార్డు స్థాయిలో వసూళ్లు అవుతాయని బయ్యర్లు నైజాం రైట్స్ కోసం పోటీ పడతారు. ఇప్పటివరకు నైజాం ఏరియాలో మొదటిరోజు షేర్ పరంగా చూసుకుంటే టాప్ లో ఆర్ఆర్ఆర్ మూవీ నిలిచింది. ఈ సినిమా 23.3 కోట్ల షేర్ నైజాంలో మొదటి రోజు కలెక్ట్ చేసింది. రెండవ స్థానంలో 22.6 కోట్లతో యంగ్




రెబల్ స్టార్ ప్రభాస్ సలార్ ఉండటం విశేషం. సినిమాకు ఇది కిక్కిచ్చే డీల్ ఇక మూడో స్థానంలో 13.7 కోట్ల షేర్ తో ఆదిపురుష్ నిలిచింది. సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం 13.3 కోట్ల షేర్ మొదటి రోజు రాబట్టింది. టాప్ 5లో 12.2 కోట్ల షేర్ తో సర్కారు వారి పాట సినిమా ఉంది. అయితే ఈ ఏడాది టాలీవుడ్ నుంచి అరడజనుకు పైగా పాన్ ఇండియా సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. ఈ సినిమాలన్నింటి పైన భారీ అంచనాలు ఉన్నాయి. వీటిలో ఏ సినిమా ఆర్ఆర్ఆర్ మొదటిరోజు నైజాం కలెక్షన్స్ రికార్డును బ్రేక్ చేస్తుందో చూడాలని ఆసక్తి అందరిలో ఉంది. మెసేజ్ ఇవ్వబోతున్న స్టార్ హీరో ఈ ఏడాది రాబోయే చిత్రాలలో మొదటగా కల్కి 2898 ఏడీ రిలీజ్ అవుతోంది. ఈ మూవీ చాలా ఈజీగా నైజాంలో ఆర్ఆర్ఆర్ సినిమా రికార్డును బ్రేక్ చేస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. కల్కి ఫస్ట్ డే నైజాం షేర్ 30 నుంచి 40 కోట్ల మధ్యలో ఉండొచ్చని భావిస్తున్నారు. తర్వాత ఐకాన్ అల్లు అర్జున్ పుష్ప ది రూల్ సినిమా కూడా ఆర్ఆర్ఆర్ ఫస్ట్ డే కలెక్షన్స్ రికార్డును బ్రేక్ చేసే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ, రామ్ చరణ్ గేమ్ చేంజర్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర సినిమాలు కూడా ఈ ఏడాది భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా ప్రాజెక్ట్సుగా రాబోతున్నాయి. ఇవి కూడా నైజాంలో మొదటి రోజు భారీ వసూళ్లు సాధించే సత్తా ఉన్న సినిమాలే. అయితే వీటిలో ఏ మూవీ ఆర్ఆర్ఆర్ కలెక్షన్స్ బ్రేక్ చేస్తుందో చూడాలి.











పొట్టేల్



ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED




శిని శెట్టిస్